

జగిత్యాల : మొక్కను నాటుతున్న గౌతమ్ రెడ్డి

మొక్కలు నాటాలి: అదనపు కలెక్టర్

పెగడపల్లి/జగిత్యాల, సెప్టెంబర్ 17 : జిల్లాలోని స్వచ్ఛతా సేవా కార్యక్రమం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మంగళవారం స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పట్టణాల్లో సెప్టెంబర్ 17 నుంచి ఆగస్టు అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో అదనపు కలెక్టర్ 'అమ్మ పేరు మీద ఒక మొక్క' నాటి అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీ రఘువరన్, డీఆర్డీవో సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలోని స్థానిక పంచాయతీ వద్ద ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఎంపీడీవో మొక్కలు నాటారు. ఎంపీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ జమున తదితరులు ఉన్నారు.

సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

మెట్‌పల్లి రూరల్: ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని మెట్‌పల్లి ఇన్‌చార్జి ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. మంగళవారం స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవాల్లో భాగంగా వెల్లుల్ల, మెట్లచిట్టాపూర్ గ్రామాల్లో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లతోనే మాన మనుగడ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, ఏపీఓ తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శులు నారాయణ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ

మాజీ ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, సెప్టెంబర్ 17 : మండలంలోని వివిధ గ్రామాల్లో బాధితులను పరామర్శించారు. మండలంలోని బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు మూగల రాజు తల్లి జయశీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని, ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన బత్తుల వెంకటయ్యను పరామర్శించారు. అనంతరం అదే గ్రామ ఎంపీటీసీ పందిల్ల రాజేందర్‌రెడ్డికి ఇటీవల భుజానికి శస్త్ర చికిత్స కాగా, వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంటా బీఆర్ఎస్ ఎండపల్లి మండలాధ్యక్షుడు సింహాచలం జగన్, ప్రధాన కార్యదర్శి జుపాక కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణరెడ్డి, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, మాజీ సర్పంచ్‌లు గంగారాం, సత్యం, లక్ష్మీనారాయణ, నాయకులు రాంరెడ్డి, భరత్‌కుమార్, అనిల్, సత్యం(బద్రీ), సంజీవ్‌యాదవ్, అశోక్‌రావు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోండి

మల్లాపూర్, సెప్టెంబర్ 17: లయన్స్‌క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ రీజీయన్ చైర్మన్ శివ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం వాసవీమాత ఆలయ ఆవరణలో మల్లాపూర్ లయన్స్‌క్లబ్, రేకుర్తి కంటి దవాఖాన సంయుక్తంగా నిర్వహించి ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 51 మంది రోగులకు పరీక్షలు చేసి, 33 మంది కంటి శస్త్ర చికిత్సకు రేకుర్తి కంటి దవాఖానకు తరలించినట్లు తెలిపారు. వైద్యుడు ప్రభాకర్, మాజీ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్, కనుక సంజీవ్, మాజీ కార్యదర్శి తోట రాజరెడ్డి, పీఆర్వో ముత్యాల రమేశ్, సభ్యులు మండ స్వామి, కొంపల్లి రాకేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

వెల్లుల్లలో అనంత చతుర్దశి

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 17: మండలంలోని వెల్లుల్ల శివారుని శ్రీ ప్రహ్లాద సహిత లక్ష్మీనృసింహాస్వామి ఆలయంలో మంగళవారం అనంత చతుర్దశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు హాజరై ఒక్కొక్కరూ లక్ష వత్తులు ముట్టించి అనంత చతుర్దశి వ్రతం జరిపారు. అర్చకులు నంబీ మనోహర్‌శర్మ, కిషన్‌శర్మ, రాజేందర్‌శర్మ, వేణుమాధవ్‌శర్మ, శ్రీనివాస్ శర్మ, అవోక్‌శర్మ, చంద్రమౌళిశర్మ వేదమంత్రాలతో వ్రతం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్‌కు చెందిన మూగ హరిశంకర్-విజయ దంపతులు దేవాలయానికి సీలింగ్ ఫ్యాన్ బహూకరించారు.

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిన రేవంత్‌రెడ్డి

- జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత
- తెలంగాణ తల్లికి విగ్రహానికి పాలాభిషేకం చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు

జగిత్యాల : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దావ వసంత

జగిత్యాల, సెప్టెంబర్ 17 : సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి, తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బతీశారని జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత ధ్వజమెత్తారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించాల్సిన చోట, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్ర హానికి జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిష్టంను, తెలంగాణ ఆస్తిత్వాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టి అందరిని వంచించాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ముఖ్యమంత్రిగా వ్యవహరించడం విడ్డూరమన్నారు. కేసీఆర్ పాలన స్వర్ణ యుగం, ఆయన పాలన తీరు ఆదర్శమన్నారు. నాలుగు కోట్ల అభిష్టంను వంచించిన సీఎం రేవంత్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం అయ్యారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, ఆవారి శివకేసరి బాబు, పాక్స్ చైర్మన్ రాజలింగం, పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, అర్బన్ మండలాధ్యక్షుడు తుమ్మ గంగాధర్, రాయికల్ మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, మాజీ ఎంఎసీ వైస్ చైర్మన్లు ఆసీఫ్, బర్కం మల్లేశ్, కొల్లూరి వేణు, రూరల్ మండల సమన్వయ సభ్యులు ఆనంద్ రావు, పడిగేల గంగారెడ్డి, పూదరి శ్రీనివాస్, చెట్టే గంగారాం, రాయికల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు చాంద్ పాషా, అర్బన్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్తయ్య, అర్బన్, రూరల్ మండల యూత్ కో ఆర్డినేటర్ హరీశ్, అర్బన్ మండల యూత్ అధ్యక్షుడు సన్నిత్ రావ్, రూరల్ మండల యూత్ ప్రధానకార్యదర్శి బాలే చందు, పట్టణ యూత్ ఉపాధ్యక్షులు ప్రణయ్, సెక్రటరీ నీలి ప్రతాప్, నాయకులు పొలస లక్ష్మి, గోవిందు పల్లె లక్ష్మి, వెంకటేశ్వర్ రావు, సాగర్ రావు, బొలిషెట్టి గంగారెడ్డి, గాజుల శ్రీనివాస్, కిశోర్, రత్నాకర్ రావు, అజయ్, నవీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరించడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమి కాదు..

మారుతీనగర్ : చరిత్రను వక్రీకరించడం కాంగ్రెస్‌కు కొత్తేమి కాదని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం కేటీఆర్ పలుపు మేరకు సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకిస్తూ మెట్‌పల్లి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాల కోసం చరిత్రను వక్రీకరించడంలో కాంగ్రెస్‌కు కొత్తేమి కాదని, పోరాడి తెచ్చుకున్న తెలంగాణను మరోసారి దగా చేసేందుకు చేస్తున్న కుట్రను తెలంగాణ ప్రజానికం చూస్తుందన్నారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ప్రజాపాలన దినోత్సవం నిర్వహించడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. భవిష్యత్తు తరాలకు నిలిచిపోయేల ముఖ్యమంత్రి ప్రసంగాలుండాలి కానీ, సీఎం రేవంత్‌రెడ్డి తొమ్మిది నెలల నుంచి కేసీఆర్ దూషిస్తూ ప్రజాపాలనను పట్టించుకోవడం లేదని ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజ లను తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తూ రాజకీయాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, కౌన్సిలర్లు ద్యావనపెల్లి రాజారాం, మొరపు గంగాధర్, భీమనాతి సత్యనారా యణ, ఉజగిరి శ్రీనివాస్, దశరథ్‌రెడ్డి, నర్సన్న, రాజాగౌడ్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లికి అవమానం జరిగితే ఊరుకోం..

కథలాపూర్: తెలంగాణతల్లికి అవమానం జరిగితే ఊరుకోమని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని భూష ణరావుపేటలో మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లివిగ్రహానికి పాలాభిషేకం చేశారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన స్థలంలో మాజీ ప్రధానీ రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం దారుణమన్నారు. తెలంగాణకు ద్రోహం చేయాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూలడం ఖాయమని హెచ్చరించారు. మండలంలోని గంభీర్‌పూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ జవ్వాజీ రేవతి స్థానికులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, మండల నాయకులు గండ్ర కిరణ్‌రావు, గుండారపు గంగాధర్, సోమ దేవేందర్‌రెడ్డి, జవిడి ప్రతాప్, గజ్జెల స్వామి, కొండ ఆంజనేయులు, శంకర్, లోక శశిధర్‌రెడ్డి, తీట్ల శంకర్, వేముల గంగరాజు, బద్దం మహేందర్, గంగారెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, సంజీవ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

మల్లాపూర్: మండల కేంద్రంలోని స్థానిక కొత్తబస్టాండ్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి స్థానిక బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఇక్కడ గ్రామ అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, మాజీ మార్కెట్‌వైస్ చైర్మన్ ఎం శరత్‌గౌడ్, టీఆర్ఎస్‌వై మం డలాధ్యక్షుడు మేకల సతీశ్, నాయకులు పెద్దిరెడ్డి లక్ష్మణ్, మహ్మద్ రఫీ, రమేశ్‌రెడ్డి, లక్ష్మణ్, నవీన్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, నికేశ్, అంజి పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ శోభాయాత్ర

మెట్‌పల్లి రూరల్: మేడిపల్లిలో విశ్వకర్మ జయంతి నిర్వహిస్తున్న విశ్వకర్మ సంఘ సభ్యులు

మారుతీనగర్/మల్లాపూర్/కథలాపూర్/కోరుట్ల రూరల్/వెల్గటూర్/మెట్‌పల్లి రూరల్/రాయికల్/మేడిపల్లి/జగిత్యాల, సెప్టెంబర్ 17 : జిల్లా కేంద్రంలో విశ్వకర్మ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని స్వర్ణకార సంఘ భవనంలో ఆదివారం విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి విరాట్ విశ్వకర్మ హోమాలు నిర్వహించారు. మంగళవారం అర్చకులు అనిల్ శాస్త్రీ, గిరిశ్ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్తర పూజ చేసి శోభాయాత్ర ప్రారంభించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గన్నెరువరం బుచ్చయ్య, సత్యం, వినోద్, అరుణ్, ప్రవీణ్, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టీవీ సత్యం, నాయకులు గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జగిత్యాల స్వర్ణ రజత, రత్నాభరణ వర్తక సంక్షే మ సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ వెనుక గల సంఘ భవనంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానికులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వంగల మురళీ, సింహరాజు చంద్రశేఖర్, తుమ్మనపెల్లి గంగాధర్, ప్రకాశ్, గట్టు వామన్, గరిపెల్లి శివనాందం, భాస్కర్, గంగాధర్, కడార్ల సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు. మేడిపల్లి మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతో పాటు మండలంలోని పోరుమల్ల, కట్లకుంట, దేశాయిపేట, మన్నెగూడెంలో విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. అన్నదానం చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మహేశ్, అశోక్, విష్ణు, నరేశ్, రాములు, మురళి, చారి, ప్రకాశ్, ప్రవీణ్, కర్ణాకర్, శ్రీహరి, రాజ్‌కుమార్, భూమయ్య, సత్యనారాయణ, గంగాధర్, ప్రభాకర్, మహేంధర్, మనోజ్, మధు, నాయకులు రఘు, సంజీవ్ పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలో వేంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు గాజోజి మురళి, ఉపాధ్యక్షుడు సంకోజి శంకర్, ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్, కోశాధికారి గట్టిపెల్లి నరేశ్ కుమార్, పంతులు గట్టుపల్లి రమేశ్ కుమా ర్, బొమ్మ కంటి రాజేశం, ఇమ్మడి విజయ్ కుమార్, సంఘ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి రూరల్ మండలంలోని వెల్లుల్లలోని మనుమయ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మేడిపల్లి గ్రామంలో విశ్వకర్మ సభ్యుల ఆధ్వర్యంలో జయంతి జరిపారు. వెల్లుల్లలో మనుమయ సంఘం అధ్యక్షుడు ప్రహ్లాద రాజు, సభ్యులు, మేడిపల్లిలో విశ్వకర్మ అధ్యక్షుడు సీర్లవంచ భార్గవ్, కోశాధికారి రాంచందర్, సభ్యులు పాల్గొన్నారు. వెల్గటూర్ విశ్వ కర్మ భగవాన్ జయంతి వేడుకలు వెల్గటూర్ మండల కేంద్రము లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్య క్రమంలో విశ్వ బ్రాహ్మణ సంగం నాయకులు తిరుమల్, రామగిరి నందయ్య ,నస్పూరి నర్సింహా చారి, సుద్దాల రమేశ్, సుద్దాల సంతోష్, బావండ్ల పెల్లి సతీష్ ,వడుకాపురం తిరుపతి, కాష నరేశ్, సీతయ్య, యశోద రాజమౌళి, ఈదుల యి శంకరయ్య, వేమునూరి మురళి , సాగర్,బోనాల చారి, సంకోజు నరేశ్ సంకోజు చారి, బావండ్ల పెల్లి కిషన్ , నరేందర్ , రాజమౌలి, శ్రీను, గొల్లపెల్లి ఆనందం పాల్గొన్నారు. కోరుట్ల రూరల్ మండలంలోని ఆయా గ్రామాల్లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపిడి మురళి, ఉపాధ్యక్షులు తాడూరి శ్రీనివాస్, కార్యదర్శి బెజ్జారపు వెంకటస్వామి, కార్యదర్శి తోగిటి అరుణ్; కోశాధికారి తుమ్మనపెల్లి శ్యాంసుందర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం సిరికొండ, తాండ్రాల, కథలాపూర్ గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం ప్రతినిధులు గాంధారి శ్రీనివాస్, కాసోజి ప్రతాప్, మధు, రాజేశం, విష్ణు, వినయ్, లతీష్, శంకర్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు, రేగుంట గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయం తి నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్ర పటానికి సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం చేశారు. ఇక్కడ సంఘం సభ్యులు పీ శ్రీనివాస్, పీ రాజయ్య, దొంతి సుభాష్, రాజోజి సదానందచారి, దురిశెట్టి బ్రహ్మ య్య, ఇనుగుర్తి ప్రసాద్, దురిశెట్టి లక్ష్మణ్, సభ్యులు పాల్గొన్నారు. మారుతీనగర్ మెట్‌పల్లి సర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా వేడుకలు
- జెండావిష్కరించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ధర్మపురి : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

కోరుట/ధర్మపురి/ ఇబ్రహీంపట్నం/ మారుతీనగర్/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి రూరల్/ కథలాపూర్/గొల్లపల్లి/మల్లాపూర్/మల్యాల/ రాయికల్/ జగిత్యాల రూరల్/మేడిపల్లి/వెల్గటూర్/ కొడిమ్యాల/జగిత్యాల కలెక్టరేట్/ సారంగాపూర్/జగిత్యాల టవర్ సర్కిల్/జగిత్యాల, సెప్టెంబర్ 17: జిల్లాలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ధర్మపురి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. అడిషనల్ ఎస్పీలు భీమ్‌రావు, డీఎస్పీ రఘుచందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఏఆర్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, రామకృష్ణ, వేణు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఎంపీ డీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు జెండా ఆవిష్కరించారు. మెట్‌పల్లి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కోరుట్ల రూరల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిషన్ జాతీయ జెండాను ఎగురవేశారు. మెట్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ జాతీయ జెండావిష్కరించారు. గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జమీరుద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ జెండావిష్కరణ చేశారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వీర్‌సింగ్, ఎండీవో కార్యాలయంలో ఎంపీడీవో జగదీష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కిరణ్‌కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మల్యాల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునీందర్, ఎంపీడీ వో కార్యాలయంలో ఎంపీడీవో స్వాతి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నీలం రవి, కొండగట్టు అంజన్న ఆలయంలో ఈవో రామకృష్ణారావు జెండాలను ఆవిష్కరించారు. రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిరంజీవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అశోక్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జగిత్యాల అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామ్మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవ సంబురాలు నిర్వహించారు. తహసీల్దార్ వసంత, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివారెడ్డి, విద్యుత్ ఏఈలు శ్రీనివాస్, జాతీయ జండాను ఎగుర వేశారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో జ్యోతి జాతీయ జెండాను అవిష్కరించారు. సారంగాపూర్, భీర్‌పూర్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల తహసీల్దార్లు వరందన్, ముజాబి నొద్దీన్, ఎంపీడీఓలు గంగాధర్, లచ్చాలు, ఎస్ఐలు దత్తాద్రి, కుమారస్వామి పాల్గొన్నారు. జగిత్యాల టవర్ సర్కిల్ తెలంగాణ అల్ సీనియర్ సిటీజెన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్ కార్యాలయాల ఆవరణల్లో ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ జెండా ఆవిష్కరించారు. కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

ప్రభుత్వ విప్ పరామర్శ

కథలాపూర్, సెపెంబర్ 17: కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన టీపీసీసీ సభ్యుడు తొట్ల అంజయ్య తండ్రి తొట్ల లింగయ్య మృతిచెందడంతో బాధితకుటుంబాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని బాధితకుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కాయితి నాగరాజు, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

దరఖాస్తు చేసుకోండి

సారంగాపూర్, సెప్టెంబర్ 17 : ఓటర్ లిస్టులను పంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డు ఏర్పాటు చేశామని, ఏమైన అభ్యంతరాలుంటే ఈ నెల 21లోపు పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో లచ్చాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గురువారం భీర్‌పూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ లిస్టుల సందేహాలపై సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బైక్ బ్యాగులో నుంచి రూ. 1.68 లక్షలు మాయం

కథలాపూర్, సెపెంబర్ 17: బ్య